# ఎండ,మేఘాల ఆటలతో రైతులకు ఇబ్బందులు

**పద్మనాభం, పెన్ పవర్, ఏప్రిల్ 19 :**మండలంలోని పలు గ్రామాల్లో రైతులు వరి, మొక్కజొన్న, చొడి పంటల పనుల్లో బిజీగా ఉన్న వేళ వాతావరణ మార్పులు వారికి ఇబ్బందుల ను కలిగిస్తున్నాయి. ఉదయం నుంచి మధ్యా హ్నం మూడు గంటల వరకు తీవ్ర ఎండలు ఉం డగా, అనంతరం అకస్మాత్తుగా దట్టమైన మేఘా లు కమ్ముకుంటున్నాయి. ఎండను ఆసరాగా చే సుకుని పంటను నూర్పు వేయడానికి, ఎండ బెట్టడానికి ప్రయత్నిస్తున్న రైతులు మేఘావృత వాతావరణంతో ఇబ్బందులు పడుతున్నారు. ఎండలో ఎండబెట్టిన ధాన్యం మళ్లీ తేమ పీల్చు కోవడం వల్ల నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి రోజు లుగా ఈ



ఎండ--మేఘాల మార్పులు కొనసా గుతుండటంతో పంటల పనులు ఆలస్యమవు తున్నాయి. వాతావరణ పరిస్థితులు స్థిరపడాల ని రైతులు కోరుతున్నారు.


పెన్ పవర్

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


# పార్టీ పొలిటికల్ అడ్వైజర్ గా పుష్ప శ్రీవాణి.



**అభినందనలు తెలిపిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు**

**గుమ్మలక్ష్మీపురం ఏప్రిల్ 19 పెన్ పవర్.** మండలం నాయకులు కార్యకర్తలు,మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి కు ఆదివారం నాడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైస్సార్సీపీ పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ( పిఎసి )మెంబర్ గా మాజీ ఉపముఖ్యమంత్రి పుష్పశ్రీవాణిని నియమించడం జరిగిందని మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆమె ప్రజలకు చేసిన సేవాభావాన్ని గుర్తించి పార్టీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ పార్టీ బాధ్యతలను అప్పగించారని అన్నారు. ఈ మేరకు మండల పార్టీ నాయకులు ఆమెకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కాలనీ' మెయిన్ రోడ్డుపై చెత్త తిప్పలు!





**పట్టించుకోని పంచాయతీ అధికారులు.. స్థానికుల ఆవేదన**

**టెక్కలి, పెన్ పవర్ ఏప్రిల్ 19:** టెక్కలి మండల కేంద్రం లోని ఎన్టీఆర్ కాలనీ 2, 3, 4, 5, 6 వీధులకు వెళ్లే ప్రధాన రహదారి పారిశుధ్య లోపంతో దర్శనమిస్తోంది. టెక్కలి ఎమ్మెల్యే , రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పోరాడి మరీ మంజూరు చేయించుకున్న ఈ సిమెంట్ రోడ్డు నేడు చెత్త కుప్పలతో దర్శనమిస్తోంది. 'స్వచ్ఛ భారత్' నినాదాలు ఇక్కడ కాగితాలకే పరిమితమయ్యాయా అన్నట్లుగా పరిస్థితి తయారైంది.

లిఅధికారుల నిర్లక్ష్యం -- అసహనంలో ప్రజలు:

కాలనీలోని అంతర్గత వీధులను శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికులు, మెయిన్ రోడ్డును మాత్రం గాలికొదిలేశారు. దీనిపై కార్మికులను ప్రశ్నిస్తే, "పై అధికారుల నుండి మాకు ఆదేశాలు లేవు" అంటూ వింత సమాధానాలు చెబుతున్నారు. ఫలితంగా ఈ మార్గం దుర్గంధం వెదజల్లుతూ రోగాలకు నిలయంగా మారుతోంది.

ప్రశ్నిస్తే దౌర్జన్యం:

దిగువ వీధుల వారు కూడా ఇక్కడే చెత్త వేస్తున్నారని, అలా చేయొద్దని కోరితే తమపై దాడులకు దిగుతున్నారని నివాసితులు వాపోతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి రోజూ పారిశుధ్య పనులు చేయించాలని, అస్తవ్యస్తంగా ఉన్న ఈ రహదారిని శుభ్రం చేయాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# హరిపురం జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీలు....



**పెన్ పవర్, ఏప్రిల్ 19...**శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురం జాతీయ రహదారిపై మందస ఎస్సై కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందితో కలిసి ఆదివారము విస్తృతంగా వాహనాలు తనిఖీలు నిర్వహించారు ప్రధాన రహదారిపై వెళ్లే వాహనాలను ఆపి డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించారు రోడ్డు ప్రమాదాలను నివారించడంపై చట్టవిరుద్ధ కార్య కలాపాలను అరికట్టేందుకు లక్ష్యమని ఎస్సై తెలిపారు ప్రజలు ట్రాఫిక్ నియా నిబంధనలు తప్పనిసరిగా పాటించవలె ను అని అన్నారు.

# నాటు తుపాకులు అప్పగించండి...

**అరకులోయ పెన్ పవర్ 19:**అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అరకులోయ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టి మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నాటు తుపాకులు అప్పగించాలని, అరకు మండలం పరిధిలో ఎవరి దగ్గరైనా నాటు తుపాకులు ఉన్నట్లయితే తక్షణమే అరకులోయ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకువచ్చి స్వచ్ఛందంగా అప్పగించాలని వారు ఆదేశించారు..అలా కాకుండా తుపాకులు మీ దగ్గర పెట్టుకొని ఉన్నట్లయితే పోలీసు వారికి తెలిసినచో వారిపై తగు చట్టపరమైన చర్యలు తీసుకోబడుననీ వారు హెచ్చరిస్తున్నారు.. మీ అంతట మీరే స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అప్పజెప్పినట్లయితే వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోబడదనీ, నాటు తుపాకుల గురించి పోలీసు బృందాలు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి ఎంక్వైరీ చేయబడుతున్నాయినీ, ఎలాంటి అనుమతులు లేకుండా మీ దగ్గర ఉంచుకోవడం చట్టపరమైన నేరంమని మీరే స్వచ్ఛందంగా అరకులోయ పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని ఆదివారం అరకు ఎస్.ఐ. మల్లేశ్వరరావు ఒక పత్రిక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..



# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. అగ్నిమాపకాధికారి సాంబమూర్తి..



**చీపురుపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 19:**ముందస్తు జాగ్రత్తలతోనే ప్రస్తుత వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరగకుండా నివారించుకోగలమని చీపురుపల్లి అగ్నిమాకు అధికారి సాంబమూర్తి అన్నారు. ఈనెల 14 నుండి 15 తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఆదివారం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి త పాటు , బాపూజీ ఆసుపత్రి లో అవగాహన కల్పించారు. ప్రధానంగా సురక్షిత పాఠశాలలు సురక్షితమైన ఆసుపత్రులు, గృహాలు కర్మాగారాలలో ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తల కొరకు కరపత్రం ద్వారా వివరించారు. ప్రత్యేకించి వ్యాపార సముదాయాలు, గోదాములు, గిడ్డంగులు, తాత్కాలిక నిర్మాణాల ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాల జరగకుండా ఎ టువంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. గృహాలలో ఐ ఎస్ ఐ మార్కు గల ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలను ఉపయోగించాలన్నారు. చిన్నపిల్లల చేతికి అగ్గిపెట్టెలు రైటర్లు టపాకాయలు, మందే పదార్థాలు అందుబాటులో లేకుండా చూసుకోవాలి అన్నారు. ప్రమాదాలు జరిగే సమయంలో మంటలను ఆర్పటానికి నీటిని ఇంటిలో నిల్వ ఉంచుకోవాలన్నారు. వంట గదిలో గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యులేటర్ వాల్లు ఆపేయాలని ఎలక్ట్రికల్ స్విచ్లు ఆన్ చేయకుండా తలుపులు పూర్తిగా తెరిచి ఉంచడం ద్వారా ప్రమాదాన్ని నివారించుకోవచ్చు అన్నారు. కర్మాగారాలకు సంబంధించి ఉద్యోగులందరినీ అగ్ని ఉనికి ప్రదేశాలను గుర్తించినట్లు చేయాలని వారికి బేసిక్ ఫైర్ ఫైటింగ్ శిక్షణ కూడా ఇవ్వాలని సూచించారు. వ్యాపార వాణిజ్య సముదాయాల వద్ద అత్యవసర సమయంలో సులభంగా బయటకు పడుటకు తగిన గుర్తింపు బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం సాంబమూర్తి తో పాటు ఏఎస్ఐ గౌరీ శంకర్, హెచ్ సి ఆదినారాయణ, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ప్రతి గ్రామాభివృద్ధి కొరకై పల్లెల బాట పడ్డ పలాస నియోజకవర్గ సమన్వయ కర్త "శ్రీ వెంకన్న చౌదరి"...

**పలాస, పెన్ పవర్ :19:**ఈ క్రమంలో ఆయన బెల్లుపట్టియ, హెన్నాలి, సిద్ధిగాం, జిల్లుండ, సొండిపూడి, మూలిపాడు, కొత్తపల్లి బిన్నల మదనాపురం గ్రామ పంచాయతీ మీదుగా సందర్శించారు.! ఈ కార్యక్రమం లో స్థానిక సంస్థ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, విజయమే లక్ష్యంగా పర్యటించి, రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి సాధించడానికి తీసుకోవాల్సిన వ్యూహాలపై చర్చ జరిపి, ఆయా పంచాయతీ గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గూర్చి చర్చించారు..ప్రతీ పంచాయతీ గ్రామాల్లో కూటమి ప్రభుత్వం, కనీస అభివృద్ధి పనులు చెయ్యకుండా, స్థానిక ఎన్నికలలో మీ వద్దకు వచ్చి మేము మిమ్మల్ని ఓట్లు అడగబోమని ఆయన హామీ ఇచ్చారు...మీరు మన టీడీపీ కార్యాలయం వద్ద మీ పంచాయతీ, గ్రామ సమస్యలు కొరకు వచ్చినప్పుడు, కార్యాలయం వద్ద వచ్చిన జనాలు వల్ల, మీతో సరిగ్గా సమయం కేటాయించక, కొందరు గ్రామస్తులు మన కార్యాలయం దూరంగా ఉండడం వలన సమస్యలు ఉన్నా తెలపడానికి రాలేకపోతున్నారని తెలుసుకొని, నేరుగా నేనే మీ వద్ద, మీ సమస్యలను తెలుసుకోవడానికి మీ పంచాయతీ గ్రామాల మధ్య వచ్చానని తెలిపారు.!

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పంచాయితీ ఎన్నికలకు ఐకమత్యంగా పనిచేస్తూ ఎన్నికలకు సమాయత్తం కావాలని, ప్రతీ కార్యకర్త ప్రజలతో సన్నిహితంగా ఉండి, ప్రభుత్వ పథకాలు, మన పార్టీ విధివిధానాలు ప్రజలకు చేరవేయాలని పిలునిచ్చారు. ముఖ్యముగా స్థానిక ఎన్నికల, అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ, ప్రజలకు మంచి సేవ దృక్పథం చేయగల నాయకులను ముందుకు తేవాలని చూసించారు...తదుపరి

పంచాయతీలలో ఉన్న సమస్యల గూర్చి ఆయా పంచాయతీ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు మరియు కార్యకర్తలుతో అడిగి తెలుసుకొని సమస్యలపై



భరోసా కల్పిస్తూ, పంచాయతీ ఆయా పరిధిలో వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి, కొన్ని పిర్యాదులకు, సంబంధిత ఆయా అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కారం చూపారు..!

ఈ పర్యటనలో భాగంగా వెంకన్న చౌదరి ప్రతీ "పల్లె" గ్రామాలు చాలా అపూర్వంగా స్వాగతం పలుకుతూ, ఆత్మీయతను, చూపించారు పల్లె ప్రజలు. ఈ కార్యక్రమం లో వెంకన్న పాటు, మందస మండల అధ్యక్షులు భావన దుర్యోధన గారు, కార్యదర్శి శాలిన మాధవరావు,కన్నారావు, చంద్ర శేఖర్ ముంజేటి, లబ్బ రుద్రయ్య, భాస్కర్ రావు తమరియా, బమ్మిడి కర్రయ్య, డొంకురు తిరుపతి, అడ్డీ ఈశ్వర్ రావు,బేసి ఈశ్వర్ రావు, బావన డిల్లేశ్వర రావు, కొనారి తులసీ, నవీన్ యాదవ్,దేబాసిస్ పండా, మెట్ట మహేష్, అడ్డి దండాసి, రమ్య బెహరా, రాజాన మహేశ్, ఔగాన ఈశ్వర్ రావు, హరీష్ గోర్లే, విక్రమ్ అగ్గున, మామిడి తాతారావు, బతకల వెంకట రావు, కుప్పిలి వెంకట రావు, పులారి సిద్ధు, మండల లచయ్య, తారకేశ్వర రావు బత్తిని మరియు ఆయా పంచాయతీల అధ్యక్ష కార్యదర్శులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..


01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసీఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి


# స్టీల్ ప్లాంట్ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించిన రాష్ట్ర సిఐటియు మహాసభ




కూరాన్న పాలెం: పెన్ పవర్, ఏప్రిల్ 19:కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలని, సొంత ఐరన్ ఒర్ గనులను కేటాయించాలని, సెయిల్ లో విలీనం చేయాలని నంద్యాల లో జరుగుతున్న 17వ రాష్ట్ర సిఐటియు మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించిందని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్యరామ్ తెలిపారు. రాష్ట్ర సిఐటియు మహాసభలలో విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం ఆపాలని, సొంత ఐరన్ ఒర్ గనులను కేటాయించాలని, సెయిల్ లో విలీనం చేయాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్య రామ్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీన్ని రాష్ట్ర సిఐటియు నాయకులు మనోహర్ బలపరిచారు.

ఈ తీర్మానాన్ని ప్రవేశ పెడుతూ జె అయోధ్య రామ్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణం నిర్ణయాన్ని ఇంకా వెనక్కి తీసుకోలేదని ఆయన వివరించారు. దేశంలో లేబర్ కోడ్స్ అమలు కాకమునుపే విశాఖ స్టీల్ ప్లాంట్ లో వాటిని అమలుకు ఒక ప్రయోగశాలగా చేపట్టారని ఆయన తీవ్రంగా విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రక్షణ కోసం జరుగుతున్న పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం తన నిరంకుశ వైఖరితో అణచివేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగించి పోరాటాన్ని ఆపలేరని స్పష్టం చేశారు. 32 మంది ప్రాణత్యాగంతో ఏర్పడిన విశాఖ స్టీల్ ప్లాంట్ భావితరాలకు అందించవలసిన బాధ్యత మన అందరి పైన ఉందని అన్నారు. మనుగడ సాగించాలంటే సొంత గనులు కేటాయించాలి లేదా సెయిల్ లో విలీనం చేయడం కోసం రాష్ట్ర ప్రజలు మరియు రాష్ట్ర కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసే విధంగా పోరాటాలను కొనసాగించే విధంగా ఉండాలని ఆయన కోరారు.

ఈ మహాసభకు స్టీల్ సిఐటియు అధ్యక్షుడు యు రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ జి పుల్లారావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి బి మహేష్ పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఉన్న టీడీపీ సీనియర్ నేత

**చందక మోహన్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 19 :**అనారోగ్యంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న 29వ వార్డు టీడీపీ సీనియర్ నాయకుడు చందక మోహన్ రావును దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు ఆదివారం పరామర్శించారు. ఆయన స్వగృహానికి వెళ్లిన ఎమ్మెల్యే మోహన్ రావు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సోమవారం పినాకిల్ హాస్పిటల్‌లో జరగనున్న శస్త్రచికిత్సకు అవస రమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడతానని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన ఆర్థిక సాయం మంజూరు అయ్యే లా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో 29వ వార్డు జనసేన అధ్య క్షుడు అంగటి శ్రావణ్ కుమార్, తెలుగుదేశం నాయకుడు ఉరుకుటి గణేష్, జనసేన నాయ కురాలు చందక భూలక్ష్మి, గ్రామ పెద్దలు తదిత రులు పాల్గొన్నారు.

## 40 ఏళ్లుగా నివసిస్తున్న ప్రజలకు న్యాయం చేయాలి అధికారులకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారి ఆదేశాలు.



**సాలూరు, పెన్ పవర్, ఏప్రిల్19:**సాలూరు పట్టణంలోని పెద్ద చెరువు గాటు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు ఈరోజు తమ సమస్యలను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు దృష్టికి తీసుకువచ్చారు. దాదాపు 40 సంవత్సరాలుగా తాము ఆ ప్రాంతంలో నివసిస్తూ జీవనం సాగిస్తున్నామని, ప్రస్తుతం అక్కడ రోడ్డు పొడిగింపు పనులు చేపట్టే పరిస్థితి ఉన్నందున తమకు భవిష్యత్తుపై ఆందోళన నెలకొందని వారు మంత్రి గారికి వివరించారు.

రోడ్డు విస్తరణకు అవసరమైన స్థలం తమ నివాస ప్రాంతం దగ్గర నుంచే వెళ్తుండటంతో తాము ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపారు. ఈ నేపథ్యంలో తమకు న్యాయం చేయాలని, సరైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు మంత్రి గారిని కోరారు.

ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గారు వెంటనే స్పందించి, సాలూరు మున్సిపల్ కమిషనర్ గారికి ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అక్కడి పరిస్థితిని తక్షణం పరిశీలించి, ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాలని మంత్రి గారు స్పష్టం చేశారు.

అలాగే అవసరమైతే వారికి నివాసానికి అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి, ప్రభుత్వ పరంగా సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రోడ్డు అభివృద్ధి పనులు కొనసాగుతున్నప్పటికీ, ఎన్నో సంవత్సరాలుగా అక్కడ నివసిస్తున్న ప్రజల సమస్యలను కూడా సమానంగా పరిగణనలోకి తీసుకోవాలని మంత్రి గారు తెలిపారు.

ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో స్థానిక ప్రజలు మంత్రి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి గారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## గౌతు శిరీష ఘనంగా సన్మానించిన నియోజకవర్గ టీడిపి....



**పలాస, పెన్ పవర్ : ఏప్రిల్ 19:**వ్యయ ప్రయాసాలు, అడ్డంకులను అధిగమించి తెలుగుదేశం పార్టీని పలాస నియోజకవర్గంలో విజయవంతంగా తీరాలకు పరుగులు పెట్టించిన మా ప్రియతమ నాయకురాలు, పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష ప్రాధాన్యత క్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించిన సందర్భంగా, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రముఖులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో పలాస నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మహిళా విభాగ నాయకులు, యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. సన్మాన కార్యక్రమాన్ని పలాస టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గౌతు శిరీష దుశాలవాతో, పుష్పమాల, అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో మాట్లాడిన పలాస టీడీపీ నాయకులు, గౌతు శిరీష పలాస నియోజకవర్గంలో టీడీపీ ని గట్టిగా నిలబెట్టిన నాయకురాలు. వారి కృషి, పార్టీ పట్ల అచంచలమైన నిబద్ధత, ప్రజల సేవా మనస్సు ఈ గొప్ప బాధ్యతకు కారణం అని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో టీడీపీ ని మరింత బలోపేతం చేసేలా ఆమె నాయకత్వం మార్గదర్శకంగా ఉంటుంది" అని మహిళా విభాగ నాయకులు మాట్లాడుతూ, "మా సోదరి శిరీష మహిళలకు ఆదర్శంగా నిలిచారు. పలాసలో టీడీపీ మహిళా శక్తిని బలపరిచినట్టు, రాష్ట్రవ్యాప్తంగా కూడా అలాగే చేస్తారు" అని అభినందించారు.

గౌతు శిరీష స్పందిస్తూ కార్యకర్తల ఆదరణతో ఈ పదవి వచ్చింది. పలాస నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, టీడీపీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తాను" అని తెలిపారు.

పార్టీ కార్యకర్తలు ఈ సందర్భంగా భవిష్యత్ ఎన్నికల్లో గౌతు శిరీష నాయకత్వంలో మరిన్ని విజయాలు సాధిస్తామని, పేర్కొన్నారు...

## పలాసలో మాజీ ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే గౌతు శిరీష సన్మానం.....




**పలాస, పెన్ పవర్ :ఏప్రిల్ 19:**2021 పలాస మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేసిన మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు సేవలను గుర్తిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలాస నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరై, గత ఐదు సంవత్సరాలుగా పదవీ బాధ్యతలు నిర్వహించి, పదవీకాలం ముగిసిన అనంతరం విరమణ చేసిన ప్రజాప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వారికి మెమెంటోలు అందజేసి, దుస్సాలువాలతో కప్పి గౌరవించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, 2021 మున్సిపల్ ఎన్నికలు పలాస రాజకీయ చరిత్రలో గుర్తుండిపోయే పోరాటంగా నిలిచాయని పేర్కొన్నారు. ఆ ఎన్నికల్లో ఎన్నో ప్రతికూల పరిస్థితులు, వాయిదాలు, ఒత్తిళ్లు, రాజకీయ ఇబ్బందులు ఎదురైనా పార్టీ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు ధైర్యంగా నిలబడి పోరాడారని ఆమె అన్నారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థులు ముందుకు వచ్చి గెలుపొందడం ఎంతో సంతోషకరమని, స్థానిక సంస్థల్లో మహిళల పాత్ర మరింత బలపడాలని ఆకాంక్షించారు.

అలాగే గత ఐదు సంవత్సరాల పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసిన కౌన్సిలర్ల మరియు సర్పంచుల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే గారు చెప్పారు. ఇది కేవలం సన్మానం మాత్రమే కాదని, పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకత్వానికి, ప్రజల కోసం అంకితభావంతో సేవలందించిన వారందరికీ కృతజ్ఞతాభివందనం అని ఆమె పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పోరాటస్ఫూర్తితో ప్రజలకు సేవ చేస్తూ, పార్టీ బలోపేతానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పలువురు అభిమానులు పాల్గొన్నారు..

సన్మాన గ్రహీతలు :వజ్జ బాబురావు , గురుటి సూర్యనారాయణ , దువ్వాడ శ్రీకాంత్, సప్ప అమ్మోజి , డిక్కాల ఆనంద్ , దొక్కరి తులసి శంకర్ , జోగా త్రివేణి మల్లేశ్వరరావు, తంగుడు ఆశా రాణి, జ్యోతి నాయికో, గాడి కూర్మారావు, కరగాన విజయలక్ష్మి, కుత్తుం రూపవతి, గోరకల వసంత స్వామి,

## మత్స్యకారుల సమస్యలపై చంద్రబాబుపై వాసుపల్లి గణేష్ కుమార్ తీవ్ర విమర్శలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 19 :**మత్స్యకారుల సంక్షేమంపై రాష్ట్ర ముఖ్యమం త్రి వైఖరి నిర్లక్ష్యంగా ఉందని మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. ఆదివారం మద్దిలపాలెంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకా రులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని ప్రతి ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇస్తున్నప్పటికీ, అమలు చేయడంలో విఫలమవుతున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు. రాష్ట్రం లో తన పదవీకాలంలో ఒక్క జెట్టీ అయినా నిర్మించారా అని ప్రశ్నించారు. గంగవరం ప్రాం తంలో జెట్టీ నిర్మిస్తానని చెప్పి మత్స్యకారులను మోసం చేశారని ఆరోపించారు.అలాగే, వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వ కాలంలోనే మత్స్యకారుల అభివృద్ధికి ప్రాధాన్యం లభించిందని పేర్కొన్నా రు. మాజీ ముఖ్యమంత్రి నేతృత్వంలో రూ.150 కోట్ల వ్యయంతో హార్బర్ నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నాయకుడు జగన్ మాత్రమేనని తెలిపారు. కరోనా సంక్షోభ సమ యంలో కూడా జువ్వలదిన్నె వద్ద హార్బర్ నిర్మాణం పూర్తి చేయడం విశేషమని అన్నారు.

వైజాగ్ ఫిషింగ్ హార్బర్‌లో జరిగిన అగ్ని ప్రమాద సమయంలో బోట్లకు నష్టం వాటిల్లగా, తక్షణమే పరిహారం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. మరోవైపు, మత్స్యకారులకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబెట్టు కోలేదని విమర్శించారు.జువ్వలదిన్నె హార్బర్‌ను ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతు న్నాయని, ఇందులో ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని ఆరోపించారు. తక్కువ విలువ ఉన్న సంస్థలకు ప్రాజెక్టులను అప్పగించడం ద్వారా ప్రభుత్వ విధానాలపై అనుమానాలు వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో వైసీపీ మత్స్యకార నేత వాసుపల్లి జానకి రామ్ మాట్లాడుతూ, విదేశీ జైళ్లలో ఉన్న మత్స్యకారులను తిరిగి తీసుకురా వడంలో జగన్ ప్రభుత్వం కీలక పాత్ర పోషించిం దని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు మత్స్యకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సత్యసాయి సేవా నిరతి కి జోహార్లు:ఎమ్మెల్యే పల్లా





**గాజువాక: పెన్ పవర్, ఏప్రిల్ 19:**దేశ వ్యాప్తంగా సత్యసాయి సేవా సంస్థలు చేస్తోన్న సేవలు చాలా గొప్పవి అని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక 74 వ వార్డు,వెంపళ్ళనగర్ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.శంకర్ సాయిరాం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక సేవ అంటే ముందుగా గుర్తొచ్చేది సత్యసాయి సంస్థలేనని అన్నారు.పేదల ఆకలి తీర్చడంలో ముందుంటూ ఆధ్యాత్మిక సేవను కొనసాగిస్తూ వస్తున్నారని,ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిస్తున్నారని కొనియాడారు.వేసవిలో అన్ని ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థలు విశాఖ జిల్లా అధ్యక్షుడు పీఆర్ఎస్ఎన్ నాయుడు,మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య,మాజీ డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు,నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్,పల్లా రమణ,బాబూరావు,సత్యసాయి యూత్ ప్రతినిధి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ్ ఐవీఎఫ్ సెంటర్ వార్షికోత్సవం

**వైద్యుల సేవలకు ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రశంసలు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 19 :** కెజిహెచ్ సమీపంలో ఉన్న కుటుంబ్ ఐవీఎఫ్ సెంటర్ మూడవ వార్షికోత్సవ వేడుకలు శనివా రం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్ర మానికి దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అతి తక్కువ కాలంలో నే అత్యున్నత వైద్య సేవలు అందిస్తూ అనేక మంది దంపతులకు సంతాన సాఫల్యం కలిగిం చడంలో కేంద్రం కీలక పాత్ర పోషించిందని కొ నియాడారు. సమాజానికి అవసరమైన సేవ లను అందిస్తున్న వైద్యులను ప్రత్యేకంగా అభి నందించారు.ఈ సందర్భంగా కేంద్రం ద్వారా లబ్ధి పొందిన పలువురు తమ అనుభవాలను పంచు కుంటూ, కుటుంబ్ ఐవీఎఫ్ సెంటర్ తమ జీవి తాల్లో వెలుగులు నింపిందని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్లు ధీరజ్, రోజా సహా సిబ్బంది, కుటుంబ సభ్యులు మరియు పలు వురు ఆహ్వానితులు పాల్గొన్నారు.

